# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయుగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948



సంపుటి : 01 సంచిక : 160 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 03 - అక్టోంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# బందర్ పోర్టును రాజధాని పోర్టుగా అభివృద్ధి చేస్తాం: సీఎం చంద్రబాబు..

"బందర్ పోర్టు పనులను ఆకస్మిక తనిఖీ చేశాం.

- నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోందని అన్నారు.
- త్వరలోనే అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడతామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం
- అమరావతికి దగ్గరగా ఉండే ఓడరేవు ఇది. రాజధానిగా పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తాం.
- ఐదేళ్ల పాలనలో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేర్చారని,
- మచిలీపట్నం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో నేనే ఈ ప్రాజెక్టు ప్రారంభించా.



మచిలీపట్నం: "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. గత వైసీపీ పాలకులు పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని సీఎం ఆరోపించారు. నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేర్చారని, కానీ దాని ప్రక్షాళనకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలంటే కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఈ పనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడతామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..

మిగతా..2లో

## ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..




- బౌలర్‌గా భారత ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు.
- ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ అనంతరం నెంబర్ అగ్రస్థానానికి చేరాడు.
- యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు.

## వారికి దిశానిర్దేశం చేసిన వైసీపీ అధినేత..

ఇక నుంచి రాష్ట్రంలో దూసుకెళ్లాలన్న జగన్..




- వైసీపీ అనుబంధ నూతన సంఘాలు, వాటి జిల్లా అధ్యక్షులను ఇటీవల వైసీపీ అధినేత నియమించారు.
- రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీ బలపేతంపై సుదీర్ఘంగా చర్చించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన 4 నెలల్లోనే వారిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

## లడ్డూ వివాదాన్ని రాజకీయ పార్టీలు వాడుకోవడం మానేయాలనీ..



విశాఖలో బుధవారం వైఎస్ షర్మిల పర్యటించారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ఏపీలో ఈ వివాదంపై రాజకీయ పరంగా విమర్శలు తిరుమల లడ్డూ వివాదాన్ని కొన్ని పార్టీలు రాజకీయంగా వాడుకుంటున్నాయని

## గాంధీ జయంతి రోజే మరో మహానీయుడి జయంతి..



2లో

లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్2న జరుపుకుంటారు.

స్వాతంత్ర్య పోరాటం పట్ల లాల్ బహదూర్ శాస్త్రి నిబద్ధత ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టింది.

## కొత్త పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ..




- ఏకంగా రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ పథకం
- 17 రోజుల వ్యవధిలో ప్రధాని మోదీ జారండ్‌లో పర్యటించడం ఇది రెండవసారి.
- సుమారు రూ.80,000 కోట్ల నిధులతో ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రారంభించాను.
- వందల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాను.

## ఇరాన్ దాడుల వేళ.. అమెరికా సాయం చేసిందిలా..!




- రాత్రిలో దాదాపు రెండు వందల బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది.
- ఇజ్రాయెల్‌పై దాడికి యత్నిస్తే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అగ్రరాజ్యం హెచ్చరించింది.
- వీటిలో చాలా వాటిని అమెరికా సాయంతో ఇజ్రాయెల్ అడ్డుకుంది.

## కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేత రాజీనామా..!




ఓ సీనియర్ నేత పార్టీకి రాజీనామా చేసి మరో పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఏపీ కాంగ్రెస్ కమిటీ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు.

ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలిందనే చెప్పాలి. ఓ సీనియర్ నేత పార్టీకి రాజీనామా చేసి మరో

మిగతా..2లో

# ఈ నెల 10న ఏపీ కేబినెట్ భేటీ..

- అధికారంలోకి వచ్చిన వెంటనే పలుమార్లు మంత్రివర్గ సమావేశం నిర్వహించింది.
- ఈ నెల 10వ తేదీన మరోసారి ఏపీ కేబినెట్ భేటీ కానున్నట్లు సమాచారం.
- ఇందులో మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక వంటి పథకాలకు ఆమోదం



ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పలుమార్లు మంత్రివర్గ సమావేశం నిర్వహించింది. ఇందులో మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక వంటి పథకాలకు ఆమోదం చెప్పడంతో పాటు అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఇదిలా ఉండగా ఈ నెల 10వ తేదీన మరోసారి ఏపీ కేబినెట్ భేటీ కానున్నట్లు సమాచారం. కాగా, ఈ కేబినెట్ సమావేశంలోనే ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీతో పాటు పీ-4 కార్యక్రమం అమలు వంటి అంశాలపై మంత్రివర్గంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

వచ్చే ఏడాది మార్చి నాటికి బందరు పోర్టును ప్రారంభిస్తాం..

మిగతా..2లో

## కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలి: హరీశ్‌రావు

2లో



క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

"బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు.

"మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు రూ.25,000

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు రూ.25,000 ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది.
- కుటుంబాల్లో విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా దృష్టి
- 16వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ
- బాధిత పిల్లలు పాఠశాలలు, కాలేజీల్లో ప్రవేశాలు కల్పించేందుకు సన్నాహాలు



కలెక్టర్ అనుదీప్ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు అన్నివిధాలుగా వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందు కొచ్చింది.

2లో

హైదరాబాద్ : మూసీ నిర్వాసితులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు అందించింది. నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు రూ.25,000 ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా నిర్వాసిత కుటుంబాల్లో విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించింది. అంగన్వాడీ నుంచి కాలేజీలకు వెళ్లే విద్యార్థుల వరకు వివరాలు సేకరించింది. నిర్వాసితుల ఇళ్లు సమీపంలో

# ఏపీ ప్రజలకు దసరా కానుక - డ్వాక్రా సంఘాలకు సంక్రాంతి గిఫ్ట్

2లో

- రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్గా మార్చేందుకు కృషి
- రాష్ట్రంలో ప్లెక్సీల నిషేధం విషయాన్ని పునఃపరి శీలిస్తామన్నారు చంద్రబాబు.
- మన ఊరును, జిల్లాను, రాష్ట్రాన్ని క్లీన్గా ఉంచేందుకు కృషి చేస్తున్న వారిని అభినంది ంచాలన్నారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు మూడు గుడ్ న్యూస్లు చెప్పారు. ఇవాళ్టి నుంచి చెత్త పన్ను వసూలు పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. అంతే కాకుండా డ్వాక్రా సంఘాలను ఇకపై చిన్నతరహా పరిశ్రమలుగా గుర్తిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్గా మార్చేందుకు కృషి చేస్తున్న వారి



కోసం ప్రత్యేకంగా గ్రూప్లు ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం అక్కడకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీజీ ఆశయాలు మేరకు వచ్చిదే స్వచ్ఛ భారత్ నినాదమన్నారు చంద్రబాబు. అందుకే దీన్ని 2014 అక్టోబర్ 2న ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారని గుర్తు చేశారు. దీని అమలు కోసం ప్రత్యేకంగా

మిగతా..2లో

## ఏపీ ప్రజలకు దసరా కానుక - డ్వాక్రా సంఘాలకు సంక్రాంతి గిఫ్ట్

మొదటి పేజి తరువాయి

ఉపసంఘం ఏర్పాటు చేశారని దానికి తాను అధ్యక్షత వహించాని తెలిపారు. అంతే కాకుండా చెత్త నుంచి సంపద సృష్టించే విషయంలో కూడా వినూత్న ఆలోచనలు చేస్తున్నట్టు వెల్లడించారు చంద్రబాబు. మన ఊరును, జిల్లాను, రాష్ట్రాన్ని క్లీన్గా ఉంచేందుకు కృషి చేస్తున్న వారిని అభినందించాలన్నారు చంద్రబాబు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రైతు సంఘాలు, డ్వాక్రా సంఘాలు చూశామని ఇకపై స్వచ్ఛ సేవకుల కోసం సంఘాలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సంక్రాంతి నుంచి వీటికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఫ్లెక్సీల నిషేధం విషయాన్ని పునఃపరిశీలిస్తామన్నారు చంద్రబాబు. అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి వారి అభిప్రాయాలు తీసుకొని ఫ్లెక్సీలు లేని రాష్ట్రంగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రాన్ని పీ4 విధానంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రచిస్తున్నామని తెలిపారు చంద్రబాబు. అందుకే పేదరికం లేని సమాజం కోసం ప్లాన్లు చేస్తున్నామన్నారు. అందుకే డ్వాక్రా సంఘాలను ఇక ఎంఎస్ఎంఈ హోదా కల్పిస్తామన్నారు. ఈ ప్రక్రియను సంక్రాంతి నుంచి చేపడతామన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు రూ.25,000

మొదటి పేజి తరువాయి

బాధిత పిల్లలు పాఠశాలలు, కాలేజీల్లో ప్రవేశాలు కల్పించేందుకు సన్నాహాలు చేపట్టింది. బాధితులను తరలించే విషయంలో బలవంతంగా కాకుండా బాధితులను ఒప్పించి, మరో ప్రాంతానికి తరలిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం 25 టీములను ఏర్పాటు చేసింది. మూసీ రివర్ఫ్రంట్ ప్రాజెక్టులో నిర్వాసితులయ్యే కుటుంబాల కోసం 16వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నదీ గర్భంలో, బఫర్ జోన్లో ఉన్న నిర్మాణాలను కలిగినవారికి పునరావాసం కోసం వీటిని ఉపయోగిస్తారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. రివర్ఫ్రంట్లో సుమారు 10,200 మంది నిర్వాసితులు అవుతారని ఇప్పటికే అధికారులు చేపట్టిన సర్వేలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో అంతకు కాస్త ఎక్కువగానే.. 16వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి అదనంగా కొత్తగా రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది.

## ఈ నెల 10న ఏపీ కేబినెట్ భేటీ..

మొదటి పేజి తరువాయి

అలాగే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చెత్తపై విధించిన పన్నును రద్దు చేసే అంశంపై కూడా ఏపీ మంత్రివర్గం సమావేశంలో ఆమోదం తెలపనుంది. అలాగే, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటుపై కూడా మంత్రి వర్గంలో చర్చించే అవకాశం ఉంది. వీటితో పాటుగా అమరావతి రాజధాని పున: నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## బందర్ పోర్టును రాజధాని పోర్టుగా అభివృద్ధి చేస్తాం: సీఎం చంద్రబాబు..

మొదటి పేజి తరువాయి

"బందర్ పోర్టు పనులను ఆకస్మిక తనిఖీ చేశాం. 3669 పీపీ మోడల్లో 2025 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ రూ.885కోట్ల పనులు మాత్రమే జరిగాయి. డెవలపర్ని పిలిచి డెడ్ లైన్ పెడతా. పోర్ట్ పనులు పూర్తి చేయకపోతే చర్యలు ఉంటాయి. ప్రాజెక్టుకు ఇంకా 36.30ఎకరాలు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయాన్ని కలెక్టర్కు చెప్పాం. పోర్ట్ ఫైనల్ ప్రాజెక్టుకు 3,696 ఎకరాలు అవసరం. ఇది పూర్తయితే మచిలీపట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది. అమరావతికి దగ్గరగా ఉండే ఓడరేవు ఇది. రాజధానిగా పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తాం. తద్వారా అన్ని ప్రాంతాలకూ మంచి జరుగుతుంది. ఇసుక కొరత ఉందని చెప్పారు. ఫాస్ట్ ట్రాక్లో ఇవ్వాలని చెప్పాం. పరిశ్రమలకు ఇక్కడ అవకాశం ఇస్తే ఎగుమతులు పెరుగుతాయి. అనేక అవకాశాలు పరిశీలించి ఇక్కడ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. మంచి పోర్టుగా అభివృద్ధి చేసి చూపుతాం. మచిలీపట్నం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో నేనే ఈ ప్రాజెక్టు ప్రారంభించా. మళ్లీ వాళ్లు మొదలుపెట్టి పనులు ఆపేశారు. ఈసారి బందర్ పోర్టు పూర్తి చేసి చూపుతాం. ఎంతోమంది ఈ ఓడరేవు కోసం పెద్దపెద్ద ఉద్యమాలు చేశారు. ప్రస్తుతం నాలుగు బెర్త్లు ఉన్నాయి. పెంచాల్సిన అవసరం ఇప్పుడు లేదు. అవసరమైతే భూ సమీకరణ మళ్లీ చేపడతాం. బందర్ ఓడరేవు, రైల్వే లైన్, జాతీయ రహదారిలతో మచిలీపట్నం రూపు రేఖలు మారిపోతాయి. జనవరి నాటికి పి-4 అమల్లోకి తెస్తాం. ప్రభుత్వ ఆస్తులను గత ప్రభుత్వం దోచుకుంది. వాటిపై విచారణ చేసి స్వాధీనం చేసుకుంటాం. ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం తీసుకుని అభివృద్ధి చేస్తుంది" అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేత రాజీనామా..!

మొదటి పేజి తరువాయి

పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అమలాపురం పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకొలను తాతాజాగీ కాంగ్రెస్ పార్టీకి, ఏపీ కాంగ్రెస్ కమిటీ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను అంబేద్కర్ కోనసీమ జిల్లా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డికి పంపారు. ఇప్పటికే ఆయన జనసేనలో చేరుతున్నట్టు ప్రచారం సాగుతోంది. అందుకు అనుగుణంగా నల్లా శ్రీధర్ నిర్వహించిన రథయాత్రలో కూడా ఆయన పాల్గొన్నారు. గతంలో స్వయంగా మంత్రి నాదేండ్ల తాతాజీ ఇంటికి వెళ్లి జనసేనలో చేరాలని కోరినప్పటికీ ఆయన తాను ముద్రగడ వెంటే ఉంటానని చెప్పి తిరస్కరించారు. అయితే ముద్రగడ వైసీపీ లో చేరినప్పటికీ తాతాజీ మౌనంగానే ఉండిపోయారు. తాజాగా కాంగ్రెస్ కి రాజీనామా చేయడం.. ఇప్పటికే జనసేన నాయకులు లింగోలు పండు, ఏడిద శ్రీనులు అధిష్టానం వద్ద లైన్ క్లియర్ చేయడంతో జనసేన పార్టీలో చేరడం లాంఛనమేనని పలువురు చర్చించుకోవడం విశేషం.

## లడ్డూ వివాదాన్ని రాజకీయ పార్టీలు వాడుకోవడం మానేయాలనీ..

తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. దీనిపై సుప్రీంకోర్టు కూడా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అయినా కూడా ఏపీలో ఈ వివాదంపై రాజకీయ పరంగా విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. కీలక కామెంట్స్ చేశారు. తిరుమల లడ్డూ వివాదాన్ని కొన్ని పార్టీలు రాజకీయంగా వాడుకుంటున్నాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విశాఖలో బుధవారం వైఎస్ షర్మిల పర్యటించారు. ఎయిర్పోర్టు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని గాంధీ జయంతిలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి దీక్షలో పాల్గొన్నారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంపై స్పందించారు. శ్రీవారి లడ్డూ వివాదంపై ముందుగా తామే స్పందించి సీబీఐ విచారణ కోరామని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఈ విషయంపై హోం శాఖ మంత్రి అమిత్ షా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు చెప్పారు. ఏపీ గవర్నర్ను కలిసి కాంగ్రెస్ పార్టీ తరపున ఫిర్యాదు చేశామన్నారు వైఎస్ షర్మిల. సుప్రీంకోర్టు సైతం ఈ విషయంలో సిట్ దర్యాప్తుపై సంతృప్తిగా లేదన్న విషయాన్ని షర్మిల ప్రస్తావించారు.లడ్డూ వివాదాన్ని రాజకీయ పార్టీలు వాడుకోవడం మానేయాలనీ.. మతం రంగు పూయకండని అన్నారు.

## కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలి: హరీశ్‌రావు

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు.

దిగజారి మాట్లాడడం మంచిది కాదు: సునీతా లక్ష్మారెడ్డి

"బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు. కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా ఖండించాం. కానీ, ఇవాళ సినీ పరిశ్రమలో ఉన్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదు. సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని కామెంట్ చేసినప్పుడు తాము మహిళలమన్న విషయాన్ని కొండా సురేఖ మరిచారా" అని ప్రశ్నించారు.

పరువు నష్టం దావా వేస్తాం: సత్యవతి రాథోడ్

"మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి. లేదంటే పరువునష్టం దావా వేస్తాం. భారాసకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. మహిళా మంత్రులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సినీ పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారు" అని ఘాటుగా స్పందించారు.

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం: మాజీ ఎంపీ మాలోత్ కవిత

"కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా. రాష్ట్ర మంత్రి అన్న స్థాయిని మర్చిపోయి ఆమె మాట్లాడుతున్నారు. వారి నోళ్లను యాసిడ్‌తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. హైడ్రాతో పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌ను కాపాడుకోవడం.

## వారికి దిశానిర్దేశం చేసిన వైసీపీ అధినేత..

మొదటి పేజి తరువాయి



అమరావతి: తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీ అనుబంధ సంఘాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి అనుబంధ సంఘాల నేతలకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వారిని ఆదేశించారు. వైసీపీ అనుబంధ నూతన సంఘాలు, వాటి జిల్లా అధ్యక్షులను ఇటీవల వైసీపీ అధినేత నియమించారు. ఈ మేరకు రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీ బలపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాలు ఇకపైన యాక్టివ్ పనిచేయాలని జగన్ ఆదేశించారు.

పథకాలు అటకెక్కాయి..

ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ.." ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన 4 నెలల్లోనే వారిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెనూ లేదు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి. విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి అటకెక్కాయి. ఆస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ, రేషన్ డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా పోయింది. వ్యవసాయం సహా అన్ని రంగాల్లో పరిపాలన కుప్పకూలింది. విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం తిరోగమనంలో చెందుతోంది. సీఎం చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఏపీలో రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోంది. వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడం లేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేకపోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు నచ్చిన వారికి మాత్రమే డబ్బులు ఇస్తున్నారు.

దేవుడికే కోపం తెప్పిస్తున్నారు..

వైసీపీ బాగుంటేనే మనమంతా బాగుంటాం. పార్టీలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే. వైసీపీ మనందరిదీ అన్న విషయాన్ని గుర్తించుకోండి. పార్టీ కోసం కష్టపడే వారికి, ఆ ప్రక్రియలో నష్టపోయిన వారికీ పూర్తిగా అండగా ఉంటాం. వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. క్షేత్రస్థాయి నుంచి వైసీపీని మరింత బలోపేతం చేద్దాం. దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. మనకు లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు. ఏపీలో పరిపాలన ఘోరంగా ఉంది. అందుకనే ప్రజల్ని డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదకి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. వీళ్ల పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు మొదలుపెట్టా. గ్రామాల వరకూ అనుబంధ విభాగాల నిర్మాణం జరగాలి. పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ కదలిక రావాలి. ప్రజల తరఫున పోరాటాల్లో చురుగ్గా ఉండాలి" అని చెప్పారు.

## కొత్త పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ..

మొదటి పేజి తరువాయి



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (బుధవారం) మరో ముఖ్యమైన పథకాన్ని ఆవిష్కరించారు.

జార?ండ్‌లో 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ఆయన ప్రారంభించారు.

ఏకంగా రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ పథకం కింద 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' కింద సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారని తెలిపారు. " సుమారు రూ.80,000 కోట్ల నిధులతో ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రారంభించాను. సుమారు 63 వేల గిరిజన గ్రామాల అభివృద్ధిని కవర్ చేస్తుంది. సుమారు 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందుతారు. భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది" అని ప్రధాని మోదీ చెప్పారు. గిరిజన యువతకు చక్కటి విద్యావకాశాలు లభించినప్పుడే గిరిజన సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయని, ఇప్పటికే 25 స్కూల్స్‌కు శంకుస్థాపన జరిగిందని అన్నారు. ధరి ఆబాబ జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కాకుండా.. జార?ండ్‌లోని హజారీబాగ్‌లో మరో రూ.83,300 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాగా 17 రోజుల వ్యవధిలో ప్రధాని మోదీ జార?ండ్‌లో పర్యటించడం ఇది రెండవసారి. ఇక జార?ండ్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎక్స్ వేదికగా కూడా మోదీ స్పందించారు. "జార?ండ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామిని అయ్యే అవకాశం ఇవాళ మరోసారి నాకు దక్కింది. కొన్ని రోజుల క్రితమే నేను జంషెడ్‌పూర్‌కు వచ్చాను. వందల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాను. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద జార?ండ్‌లోని వేలాది మంది పేదలకు సొంత పక్కా ఇళ్లు లభించాయి. ఇక రోజుల వ్యవధిలోనే జార?ండ్‌లో రూ.80 వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ పథకాలు గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి సంబంధించినవి" అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

## ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..

మొదటి పేజి తరువాయి




ఢిల్లీ: ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా భారత ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఇప్పటి వరకు నెంబర్ వన్ స్థానంలో కొనసాగిన టీమిండియా స్పిన్నర్‌ను వెనక్కి నెట్టారు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన మిస్టరీ బౌలర్ బుమ్రా నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ బుధవారం టెస్ట్ ర్యాకింగ్స్‌ను ప్రకటించింది. ర్యాకింగ్స్‌లో యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్, సీనియర్ బాటర్ విరాట్ కోహ్లీ సైతం ర్యాంకులను మరింత మెరుగుపరుచుకున్నారు.

రెండోసారి నెంబర్ వన్..

భారత్ బంగ్లాదేశ్ మధ్య జరిగిన రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో ఫాస్ట్ బౌలర్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో 11 కూల్చాడు. రెండోస్థానంలో ఉన్న బుమ్రా 870 పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. అశ్విన్ 869 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. బుమ్రా టెస్ట్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలువడం ఇది రెండోసారి. ఇంతకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్ అనంతరం నెంబర్ అగ్రస్థానానికి చేరాడు. ఆ తర్వాత ర్యాంకు పడిపోయింది. ఇంతకు ముందు ఫాస్ట్ బౌలర్లలో టీమిండియా నుంచి కపిల్‌దేవ్ ఈ ఘనత సాధించాడు. కాన్పూర్ టెస్టులో బుమ్రా మొత్తం ఏడు వికెట్లు తీయగా, అశ్విన్ ఐదు వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మిరాజ్ నాలుగు స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి చేరుకున్నాడు. సీనియర్ స్పిన్నర్ షకీబ్ అల్ హసన్ 28వ స్థానానికి చేరుకున్నాడు.

మూడోస్థానానికి జైస్వాల్

బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పుడు 792 పాయింట్లు అతని ఖాతాలో ఉన్నాయి. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 47.25 సగటుతో 189 పరుగులు చేశాడు. 22 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ మూడు అర్ధ సెంచరీలను సాధించాడు. బ్యాట్స్‌మెన్ టెస్టు ర్యాంకింగ్స్‌లో జో రూట్ అగ్రస్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

6వ ప్లేస్‌లో విరాట్

ఇక టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ 6వ స్థానానికి చేరుకున్నాడు. చెన్నై టెస్టులో 6, 17 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరిన కోహ్లీ.. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్-10లో చోటు దక్కలేదు. కాన్పూర్ టెస్టులో పునరాగమనం చేసిన విరాట్ 47, 29 (నాటౌట్) పరుగులు చేసి విజయంలో కీలక పోషించాడు. దాంతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆరు స్థానాలు ఎగబాకి 6వ ప్లేస్‌కి చేరాడు. ఇక రిషబ్ పంత్ 9వ స్థానంలో ఉన్నాడు.

## ఇరాన్ దాడుల వేళ.. అమెరికా సాయం చేసిందిలా..!

మొదటి పేజి తరువాయి



పశ్చిమాసియాను మళ్లీ యుద్ధ మేఘాలు కమ్మేశాయి. హెజ్‌బొల్లా , హమాస్ అగ్రనేతలను అంతమొందించిన ఇజ్రాయెల్ ప్రతీకార చర్యలకు దిగింది. ఒక్క రాత్రిలో దాదాపు రెండు వందల బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. వీటిలో చాలా వాటిని అమెరికా సాయంతో ఇజ్రాయెల్ అడ్డుకుంది. మరి ఈ ఉద్రిక్తతల వేళ అగ్రరాజ్యం ఎలా అప్రమత్తమైంది..? టెల్ అవీవ్‌కు ఏ విధంగా సాయం చేసిందనేది చర్చనీయాంశంగా మారింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమాసియాలోని పరిస్థితులపై అమెరికా ప్రత్యేక దృష్టి పెట్టింది. నిత్యం అక్కడ ఏం జరుగుతుందనేది అధ్యక్షుడు జో బైడెన్ గమనిస్తూనే ఉన్నారు. ఇజ్రాయెల్‌పై దాడికి యత్నిస్తే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అగ్రరాజ్యం హెచ్చరించింది. అయినప్పటికీ ఇరాన్ వెనక్కి తగ్గలేదు. అదే సమయంలో సిచ్యువేషన్ గదిలో కూర్చున్న జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పశ్చిమాసియాలోని పరిస్థితులను ప్రతి క్షణం పర్యవేక్షించారు. ఇజ్రాయెల్‌కు సాయం చేయమని ఆయన అమెరికా మిలటరీకి ఆదేశాలు జారీ చేసినట్లు వైట్‌హౌస్ స్థానిక మీడియాకు వెల్లడించింది.

### ఇజ్రాయెల్‌ను అప్రమత్తం చేసి..

ఇరాన్ దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు నిఘా వర్గాల ద్వారా అమెరికాకు సమాచారం అందింది. ఈ ఏడాది ప్రారంభంలో టెహ్రాన్ చేసిన దాడి కంటే ఇప్పుడు జరగబోయేది పెద్దదంటూ ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. రాబోయే 12 గంటల్లో దాడి జరగొచ్చని అప్రమత్తం చేసింది.

ఒకప్పటి మిత్రులే.. ఇప్పటి బద్ధ విరోధులు: ఇరాన్-ఇజ్రాయెల్ సంబంధాలు ఇలా..!

### క్షిపణులపై అమెరికా దాడి ఇలా..

దాడికి ముందు తూర్పు మధ్యధరా ప్రాంతంలో యూఎస్ఎస్ కోల్, బుల్కెలీ అనే రెండు అర్లీ బర్క్- క్లాస్ డెస్ట్రాయర్లు అమెరికా మోహరించి ఉంది. ఇరాన్ కుట్రను తిప్పికొట్టేందుకు ఇజ్రాయెల్-అమెరికా దళాలు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకున్నాయి. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్‌పైకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను అడ్డుకునేందుకు అమెరికా డజన్ల కొద్ది ఇంటర్‌సెప్టర్స్‌ను పంపించిందని పెంటగన్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. అమెరికా అడ్డుకోవడంతో ఇజ్రాయెల్ భూతలంలో తక్కువ నష్టం జరిగినట్లు తెలిపారు. ముఖ్యంగా ఐడీఎఫ్‌తో టచ్‌లో ఉంటూ ఇరాన్ కుట్రను ఎప్పటికప్పుడు గమనిస్తూ దాడులను తిప్పికొట్టినట్లు వివరించారు.

## గాంధీ జయంతి రోజే మరో మహనీయుడి జయంతి..

మొదటి పేజి తరువాయి




ఢిల్లీ: అక్టోబర్ 2 అంటే గుర్తొచ్చేది గాంధీ జయంతి. అదే రోజు మరో మహనీయుడి జయంతి కూడా. దేశానికి మూడో ప్రధానమంత్రిగా సేవలందించిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్2న జరుపుకుంటారు. దృఢమైన నాయకత్వానికి ఆయన చిరునామా. క్లిష్ట సమయాల్లో దేశానికి మార్గనిర్దేశం చేసిన నాయకుడు. 1965 ఇండో-పాక్ యుద్ధ సమయంలో జై జవాన్-జై కిసాన్ నినాదంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నేత. ఆ నినాదాన్ని తలుచుకుంటే వెంటనే గుర్తొచ్చే నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి. యుద్ధ సమయంలో సైనికులు, రైతుల పాత్రను గుర్తుచేస్తూ జై జవాన్-జై కిసాన్ నినాదాన్ని ఇచ్చారు. 1904లో ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో జన్మించిన శాస్త్రి, సామాన్య ప్రజలతో బాగా కలిసిపోయిన నాయకుడిగా పేర్గాంచారు. ఆయన నిరాడంబరమైన జీవితం నేటి తరానికి ఆదర్శం. స్వాతంత్ర్య పోరాటం పట్ల లాల్ బహదూర్ శాస్త్రి నిబద్ధత ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టింది. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత ప్రధానమంత్రిగా దేశ ప్రజలు అత్యంత ఎక్కువగా అభిమానించే నాయకులలో ఆయన ఒకరిగా నిలిచారు.

ఇండో-పాక్ యుద్ధ సమయంలో..

1964 జూన్ 9 నుంచి 1966 జనవరి 11 వరకు లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రిగా పనిచేశారు. 1965లో భారత్-పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఆయన ప్రధానిగా అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించారు. జై జవాన్- జై కిసాన్ నినాదంతో ఆయన ఇచ్చిన పిలుపు భారతదేశ భద్రత, జీవనోపాధికి భరోసా ఇవ్వడంలో కీలకంగా పనిచేసింది. సైనికులు, రైతుల అనివార్య పాత్రను ఆయన గుర్తించారు. ఈ నినాదం నేటికీ ప్రజల మనసుల్లో పాతుకుపోయింది. సవాళ్ల సమయాల్లో దేశానికి ఆ నినాదం స్ఫూర్తినిచ్చింది. పదవిలో తక్కువ కాలం ఉన్నప్పటికీ, ప్రధానిగా ఆయన దేశ వ్యవసాయ రంగం, ఆర్మీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు.

లాల్ బహదూర్ శాస్త్రి గురించి..

లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, దేశభక్తి, నిస్వార్థత కలిగిన నాయకుడు. ప్రజాసేవకుడు అనే పదానికి అర్థం చెప్పిన నాయకుడు. సంక్షోభ సమయాల్లో జాతిని ఐక్యం చేసిన నేత. భారతదేశానికి శాస్త్రి చేసిన సేవలను స్మరించుకోవడానికి దేశవ్యాప్తంగా ఆయన జయంతి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శాస్త్రి సేవలను గుర్తుచేసుకుంటూ.. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిస్తారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిషువాళ్లకు వ్యతిరేకంగా పోరాడినందుకు లాల్ బహదూర్ శాస్త్రి అనేక సార్లు జైలుకు వెళ్లారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆర్యవైశ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అధికారులు, నాయకులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, తహసిల్దార్ రవికుమార్, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, కమిషనర్ నూరుల్ నజీబ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, బీ ఆర్ ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో హింసకు తావు లేకుండా అహింస నే ఆయుధంగా చేసుకొని తెల్ల దొరలను ఈ దేశం నుంచి పాల దొరలారని ఆయన అన్నారు గాంధీ మహాత్ముని పేరు మీద స్వచ్ఛతా-హి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం
### జయంతి వేడుకల్లో కలెక్టర్, మేయర్



నిజామాబాద్, **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. జాతిపిత చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వరద బాధితుల సహాయార్థం విద్యార్థుల విరాళం

కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం జానకంపేట్ లోని ఇమేజ్ స్కూల్ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. మహాత్ముని జయంతి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి, వరద బాధితుల సహాయార్థం రూ. 16,116 విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పాఠశాల నిర్వాహకులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టుకొని పితృఅమావాస్య జరుపుకున్న అభ్యుదయవాది



ఇబ్రహీంపట్నం,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** పితృ దేవతల్ని శ్రాద్ధకర్మాదులతో అర్చించాలని చెప్పే సందర్భాలు పురాణాల్లో చాలా ఉన్నాయి. అసలు పితృదేవతలు ఎవరనే సందేహానికి, ప్రశ్నలకు ఈ కథనం సందర్భం సమాధానమిస్తుంది. ప్రతి మాసంలోనూ వచ్చే అమావాస్య, మహాలయ అమావాస్య అన్నా పితృదేవతలకు ఎంతో ఇష్టమని ఆ రోజు శ్రాద్ధ కర్మాదుల్ని చేస్తే మంచి ఫలితం ఉంటుందని పెద్దలు చెబుతారు. అయితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన దళిత బహుజనవాది రెబ్బటి రాజేందర్ యాదవ్ మహాలయ అమావాస్య రోజైన నేడు పితృ దేవతలకు చేసుకున్న పండగ విజ్ఞులను ఆలోచింపజేస్తుంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన జీవించిన కాలమంతా అట్టడుగు అణగారిన కులాల అభ్యున్నతికి తన శక్తినంతా దారబోసి చివరికి వారి అభ్యున్నతి ధ్యాసలో తన కుటుంబ సభ్యులను కూడా కోల్పోయిన మహనీయుడు మనకు ఎట్లా పితృదేవుడు కాకుండా పోతాడాని మదిలో అంతర్మధనపడి నేటి మహాలయ అమావాస్యరోజు అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టుకొని పితృదేవునిగా తలచి శ్రద్ధాకర్మాదులతో పండుగ చేసుకోవడం గ్రామంలో కొంత చర్చనీయాంశం అయింది. రెబ్బటి రాజేందర్ నేడు ఆచరించిన మహాలయ మవాస్య పండగ తీరుపట్ల గ్రామ పెద్దలు, అభ్యుదయవాదులు, అట్టడుగు, అణగారిన కులాల ఉద్యమకారులు, సామాజిక మార్పు కోరే ప్రతి ఒక్కరు అభినందిస్తూ ఉన్నారు.

## బడధనాంపల్లిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



రాజవొమ్మంగి, **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని బడధనాంపల్లి గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు స్థానిక సర్పంచ్ లక్ష్మీ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వీధి రోడ్లు, డ్రైనేజీ లు పరిశుభ్రంగా ఉండాలన్నారు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో గొల్లపూడి సతీష్,దొరబాబు,పెదకాపు, స్థానిక ప్రజలు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు



రాజవొమ్మంగి, **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో గాంధీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణ,గుమ్మడి సూర్యనారాయణ,ఆశ,గంగా భవానీ,పాల్ బాబు తదితరులు పాల్గొన్నారు

# రేపల్లె నియోజకవర్గం లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

రేపల్లె **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** భారతదేశ స్వాతంత్రం కోసం మోహన్ దాస్ కరంచంద్ గాంధీ బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టేందుకు అహింసా శాంతియుత మార్గంలో స్వాతంత్ర ది తీసుకువచ్చారని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద ఉన్న మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ టికెవి కొత్త ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

### వైసిపి కార్యాలయంలో

భారతమాత గర్వించదగ్గ జాతిపితామహులైన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి ఉభయుల జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త మన ప్రియతమ నేత ప్రముఖ వైద్య



నిపుణులు డాక్టర్ ఈవూరు గణేష్ గారు తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు విరివిరిగా పాల్గొన్నారు.

### రేపల్లె పోలీస్ స్టేషన్ ఆవరణలో

మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ సీఐ మల్లికార్జునరావు రూరల్ సీఐ సురేష్ కుమార్లు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ కే తిరుపతిరావు సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటం కు



పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

### తాసిల్దార్ కార్యాలయం

భారతదేశ స్వాతంత్రం కోసం మోహన్ దాస్ కరంచంద్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## మహాత్ములకు అధికారుల సత్కారం....



నిజామాబాద్ జిల్లా **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలతో సత్కరించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారు అడిషనల్ కలెక్టర్ అంకిత గారు మున్సిపల్ కమిషనర్ మకరన్ గారు మరియు మునిసిపల్ చైర్పర్సన్ గారు నీతూ కిరణ్ గారు మరియు ఇతర నగర ప్రముఖులు హాజరైనారు మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ పెద్దవారి ఆశయాలను మరియు వారి యొక్క ఆలోచనలు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని మరియు జిల్లా ప్రజలకు గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు

## సూర్యలంక బీచ్ ని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులను ఆకర్షించేలా ఉంచాలి



బాపట్ల **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**సూర్యలంక బీచ్ ని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులను ఆకర్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమం బుధవారం జరిగింది. పర్యావరణం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సముద్ర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అధికారులు పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు విసర్జించాలన్నారు. బీచ్ లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలలో నెహ్రూ యువ కేంద్రం యువత పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. భావితరాలకు మంచి పర్యావరణం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, నెహ్రూ యువ కేంద్రం యువత, తదితరులు పాల్గొన్నారు.

## దిగు మరి లో గ్రామసభ ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్



నార్పల **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** గ్రామమునందు జరిగే గ్రామసభకు ముఖ్యఅతిథిగా అనంత పురము జిల్లా కలెక్టర్ హాజరవుతున్నారు కావున మండల అధికారులు అందరూ దుగు మర్రి గ్రామసభకు హాజరవుతారు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, 3-10-2024, నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభ తాత్కాలికంగా వాయిదా వేయబడును మరి కొద్ది రోజుల్లో జరిగే గ్రామసభను మీకు తెలియజేస్తామ మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ, అశ్వత్థమ నాయుడు గ్రేడ్ వన్ నార్పల

## గ్రామసభకు ఆసక్తి చూపని ప్రజలు



నార్పల **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో గురువారం స్వచ్ఛతాహి సేవ ముగింపు గ్రామసభను అధికారులు నిర్వహించారు. గ్రామసభకు హాజరు కావడానికి ప్రజలు ఆసక్తి చూపలేదు. ప్రజలు హాజరు లేకపోవడం వల్ల గ్రామ సభ వెలవెల పోయింది. కార్యక్రమంలో సర్పంచ్ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు, సచివాలయ కార్యదర్శి పరశురాం, సాయి చరణ్, ఉప సర్పంచ్ శ్రీరాములు, వార్డ్ మెంబర్ కొత్తమిద్దె నాగభూషణం, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేద్దాం



నార్పల **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు గంజికుంట రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ.. అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో మహాత్ముడు ఆంగ్లేయులపై పోరాటం సాగించారని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే గ్రామ స్వరాజ్యం వస్తుందని, స్వచ్ఛ ఆంధ్ర కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్య, రహంతుల్లా, వినోదం లోకేష్, గిరీష్, అశోక్, సోమనాథ్, వెంకటేష్, శెట్టి రామకృష్ణ, ప్రదీప్, చరణ్ పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి



నార్పల **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** రాష్ట్ర రాజకీయాలు హాస్యాస్పదంగా, ప్రజలు నవ్వుకునే రీతిలో సాగుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి పేర్కొన్నారు. అధికారపక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించాలని, లడ్డు వ్యవహారాన్ని చట్టాలకు వదిలివేయాలని కోరారు. దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా తిరుపతి లడ్డును రాజకీయాల నుండి దూరం ఉంచాలని సూచించిందని పాలెం నారాయణ స్వామి తెలిపారు. మండల కేంద్రంలో వాల్మీకి సమావేశ మందిరంలో సిపిఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి, నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని కోరారు. అనంతపురం జిల్లాలో రైతాంగం కరువు కోరల్లో చిక్కుకుందని తెలిపారు. పెట్టుబడి సాయం అందివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చెన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం నేత శీన, నార్పల సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, సీనియర్ నాయకులు రామాంజి, సహాయ కార్యదర్శి రమేష్, సుధాకర్, నారాయణప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, మండల నాయకులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలలో కింగ్స్ వే విద్యార్థుల ప్రతిభ



రేపల్లె **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**తైక్వాండో జిల్లా స్థాయి టోర్నమెంట్ లో కింగ్స్ వే అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనపర్చినట్లు అకాడమీ గ్రాండ్ మాస్టర్ జగన్మోహన్ రావు తెలిపారు. స్థానిక అకాడమీలో బుధవారం మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ మంగళవారం తెనాలి ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో టోర్నమెంటులు నిర్వహించినట్లు చెప్పారు. పోటీలలో పాల్గొన్న కింగ్స్ వే అకాడమీ విద్యార్థులు బాలుర విభాగంలో ఒక సిల్వర్ మెడల్ నాలుగు బ్రాంజ్ మెడల్స్ సాధించారని చెప్పారు. మెడల్స్ సాధించిన వారిలో పి. సాయి రాఘవ సిల్వర్ మెడల్ సాధించగా, సోహన్, చరణ్ గౌడ్, నికిలేశ్ వర్మ, రోషన్ కుమారు లు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మెడల్స్ సాధించిన అకాడమీ విద్యార్థులను క్రీడాకారులను కోచ్ రవీంద్ర పలువురు క్రీడాకారులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రేపల్లె **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** ప్రతి ఒక్కరూ తమ గృహాల ఆవరణలో డ్రైనేజీ నీరు నిలవకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అన్నగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం పట్టణంలో స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాల పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉన్న కారణంగా దోమలు పెరిగి రోగాలు భారిని పడతారని తెలియజేశారు పట్టణంలో పందులు ఆవులు కుక్కల బెడదను త్వరితగతిన తొలగించాలని కమిషనర్ సాంబశివరావుకు శివప్రసాద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు

## సత్యాగ్రహమే ఆయుధంగా...గాంధీజీ పోరాటం



రేపల్లె **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ వారితో అలుపెరగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్ముడు గాంధీజీ అని పట్టణ సీఐ మల్లికార్జున రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ సీఐ మాట్లాడారు. మోహన్దాస్ కరంచంద్ గాంధీ, గుజరాత్ లోని పోర్బందర్ లొ 1869 అక్టోబర్ 2న జన్మించారని చెప్పారు. భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో అహింసాహిత మార్గంలో పోరాడిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. స్వాతంత్ర సమరంలో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని అన్నారు. మహాత్మా గాంధీ చేపట్టిన అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా వంటి మహానాయకులు తమ దేశాల్లో అణగారిన వర్గాల కోసం పోరాడారని గుర్తు చేశారు. గాంధీ ఆశయాలు, ఆలోచనలు ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వాలకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. గాంధీజీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. జాతిపిత జయంతితో పాటు, మచ్చలేని నాయకుడు, కేంద్ర తొలి రైల్వేమంత్రి, దేశ రెండో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. ఆ మహనీయుల త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సురేష్ బాబు, ఏఎస్ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ సోము, కృష్ణ, పోతురాజు, పూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి మండలం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** వరంగల్ నగర పరిధిలోని 66 డివిజన్ హసన్ పర్తిలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా హసన్ పర్తి బస్టాండ్ ఆవరణంలో గాంధీ విగ్రహానికి ఆ మహనీయునికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం సైన్యంగా స్వాతంత్ర్య పోరాటానికి దిక్సూచి మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగా పాటిస్తున్నారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. తంగెలపల్లి తిరుపతి. 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్. జను రవీందర్. వెంకటేశ్వర్లు. వీసం సురేందర్ రెడ్డి ఆ రెల్లి వెంకటస్వామి. పుల్ల రవీందర్.వేల్పుల సంపత్. సాయిని రామరాజు.తాళ్ల మధు. బిగుళ్ల సురేష్.బండ చంటి రెడ్డి.మట్టెడ సాంబయ్య. కొండమీద సంతోష్,వల్లాల గంగాధర్. చందరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య శతాబ్ది 2047 నాటికి బాపూజీ కలలు కన్న రామరాజ్య స్థాపన మోడీ లక్ష్యం



ఏలేశ్వరం,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి మరియు భారత రత్న ,భారత రెండవ ప్రధాని శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురష్కరించుకుని స్థానిక శివాలయం ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం గ్రామ సభ నిర్వహించి తడి చెత్త ,పొడి చెత్త కి సంబంధించిన డస్ట్ బిన్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య శతాబ్ది 2047 నాటికి గాంధీజీ కలలు కన్న రామ రాజ్య స్థాపనే లక్ష్యం ప్రధాని మోడీ పని చేస్తున్నారని, బాపూ ఆశయాలు,ఆదర్శాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకు వెళున్నారని శ్రీనివాస్ అన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు నిర్వహించిన సేవా పక్షోత్సవాలు నేటితో ముగిసినట్లు తెలిపారు.ఉప సర్పంచ్ మజ్జూరి రామ లింగేశ్వర రావు,కూటమి నాయకులు సంగన ప్రభుజీ, వెలుగురి హరే రామ, బచ్చల నాగ శివ, వనుం శ్రీను,దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** వికారాబాద్ గాంధీ పార్క్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈరోజు వికారాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్ లో మున్సిపల్ చైర్ పర్సన్ స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, అనంత్ రెడ్డి, కల్కొడా నర్సింలు, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, నాయకులు వెంకట్ రెడ్డి, మాలే లక్ష్మణ్, మొముల రాజ్ కుమార్, రెడ్యానాయక్, షరీఫ్, ప్రవీణ్, నర్సింలు, చాపల శ్రీనివాస్, మల్లికార్జున గౌడ్, గంగులి, ముస్తఫా, అన్ని పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పిఆర్టియు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ జట్లకు స్పోర్ట్స్ యూనిఫామ్ లు అందజేత ..



రామడుగు,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**ఎస్ జి ఎఫ్ 17 సంవత్సరాల విభాగానికి చెందిన బాల బాలికలకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ ను రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన షీప్,గోట్ ఛైర్మెన్ శనిగరపు అంజన్ కుమార్ అందజేశారు. ఈ రెండు జట్లు నారాయణపేట జిల్లా కోస్గిలో ఈ నేల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటాయని జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుకుమార్ తేలిపారు.ఈ పోటీలలో పాల్గొనబోయే జిల్లా జట్లకు శనిగరపు అంజన్ కుమార్ 32 జతల స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేస్తూ కరీంనగర్ జిల్లా ను రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో నిలపాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుకుమార్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జి శ్రీను,ఫిజికల్ డైరెక్టర్లు కొమురోజు కృష్ణ, బాబు శ్రీనివాస్, బన్సీలాల్, ఆడేపు శ్రీనివాస్, రాజకుమార్ ,హనుమంతు, అనూప్ రెడ్డి,మహేష్ ,లావణ్య ,క్రీడ దుస్తుల స్పాన్సర్ శనిగరపు అంజన్ కుమార్,హ్యాండ్‌బాల్ ఎన్ ఐ ఎస్ కోచ్ కలిగేటి శ్రీనివాస్,మనీ అకాడమీ డైరెక్టర్ మహిపాల్ పాల్గొన్నారు. క్రీడా దుస్తులు అందజేసిన అంజన్ కుమార్ ను ఫిజికల్ డైరెక్టర్ లందరూ అభినందించారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి బావిలో శవమై తేలాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**చేపల వేటకు వెళ్తున్న అని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన వ్యక్తి బావిలో శవమై తేలిన ఘటన వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ శివారులోని మంగలోళ్ల బావిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అమరచింత పట్టణానికి చెందిన తెలుగు దివిటి రాజు(40) తల్లిదండ్రులు చనిపోగా జి ఎస్ నగర్ లో అక్క పద్మ (బాలు) రాజు కూలినాలి చేస్తూ జీవిస్తున్నారు. మృతుడు రాజుకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. కాగా వారు చదువు నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నారు. మృతుని భార్య ఇటీవలే టీవీ వ్యాధితో మృతి చెందింది. అక్క పద్మ పూల వ్యాపారం చేస్తూ తమ్ముడికి చేదోడు వాదోడుగా ఉంటుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం చేపల వేటకు వెళ్తున్నానని అక్కకు చెప్పి వెళ్ళాడు. ఎంతకూ తిరిగి తమ్ముడు రాకపోవడంతో బంధువులతో కలిసి వెతికారు. బుధవారం మధ్యాహ్నం పట్టణ శివారులోని మంగలోళ్ల బావిలో రాజు చేపల వల చుట్టుకొని శవమై తేలాడు. కుటుంబ బంధువుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## మహిళల ఆర్థికాభివృద్దే వివేకానంద సేవా సమితి లక్ష్య



ఏలేశ్వరం**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివేకానంద సేవా సమితి కృషి చేస్తుందని అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు అన్నారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో సుమారు 50 మంది మహిళలకు 16 వారాల వ్యవధిలో సేవాసమితి సభ్యురాలు ఆగపు అమ్మాజీ మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణను ఇచ్చి సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు జ్యోతుల పెదబాబు, వరుపుల సత్యవేణి,పెంటకోట మోహన్,గొల్లాజి,పంతం పద్మనాభం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు నాయకుల చేతుల మీదుగా సేవా సమితి సభ్యులు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలతో పాటు మహిళలకు ఆర్థికపరమైన భరోసా కల్పించాలని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని,వీరికి ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని తెలిపారు శిక్షణ ఇచ్చిన అమ్మాజీని,సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరావుని నాయకుల సమక్షంలో మహిళలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కదలి సత్యనారాయణ, సిరి ఫుడ్స్ కృష్ణ,అడపా శివ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీర రాఘవులు గారి జ్ఞాపకార్థం నిరుపేదలకు భోజనం పంపిణీ



పాదిలి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** మహాలయ అమావాస్య సందర్భముగా స్వర్గీయులు శ్రీ వీర రాఘవులు గారి పేరు మీద నిరుపేదలకు వారి కొడుకు మధుసూదన్ గారి సహకారంతో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు యాచకులకు భోజనం పంపిణీ చేయడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మీ వైపు నుండి కూడా చేయాలి అనుకుంటే 8500009928 నంబర్కు సంప్రదించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, ప్రసాదు, రాధా తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వాలని డిమాండ్



హుజురాబాద్ నియోజకవర్గం**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి దేశవ్యాప్తంగా డిజిటల్ మీడియా విస్తరించిన నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మీడియా రంగాన్ని వెంటనే గుర్తించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) డిమాండ్ చేసింది. ఉత్తర ప్రదేశ్ లోని మథుర(బృందావన్)లో గల బ్రిందా ఆనందం రిసార్ట్స్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మూడు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా రంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపి పలు తీర్మానాలు చేశారు. సమావేశాల్లో ఆమోదించిన పలు తీర్మానాలను ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బుధవారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. డిజిటల్ మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు,ఇతర సదుపాయాలు ఇవ్వాలని జాతీయ కౌన్సిల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. డిజిటల్, శాటిలైట్, యూట్యూబ్ చానళ్ళు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో హింస, విద్వేషం, అశ్లీలత, పిల్లలపై జరిగే అమానవీయ సంఘటనలు వంటి వార్తలను ప్రసారం చేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని సమావేశం సూచించింది. డిజిటల్ వినియోగదారుల హక్కులు, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, వీడియో ఆధారిత మల్టీ మీడియా, కంప్యూటర్ జనరేటెడ్ న్యూస్ వెబ్ సైట్లు, న్యూస్ యాప్ లలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ ప్రభుత్వాలు గుర్తించాలని జాతీయ కౌన్సిల్ సమావేశాలు విజ్ఞప్తి చేశాయి. డిజిటల్ మీడియా వివిధ అంశాలపై ప్రశ్నించడం, మాట్లాడడం, రాయడం కొనసాగిస్తూనే ఉండాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఉండాలని, ప్రభుత్వ కార్యకలాపాలు సేకరించి ప్రజలకు అందించేందుకు తోడ్పడాలని సమావేశం సూచించినట్లు వారు తెలిపారు. మీడియా స్వతంత్ర, నిష్పాక్షిక, సాహసపూర్వక వ్యవస్థగా కొనసాగుతూ, ప్రజల ప్రతీ శబ్దాన్ని వినిపించేలా కృషి చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. కేరళ,తమిళనాడు,ఉత్తర ప్రదేశ్,ఢిల్లీ రాష్ట్రాలు ఆన్ లైన్ జర్నలిస్టులకు గుర్తింపు ఇవ్వడం, జర్నలిస్టులకు అధికారిక ప్రెస్ అక్రెడిటేషన్, సమావేశాల్లోకి ప్రవేశం వంటి సదుపాయాలు కల్పించడాన్ని జాతీయ కౌన్సిల్ సమావేశాలు స్వాగతిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో మీడియా కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసి, డిజిటల్, వెబ్ మీడియా జర్నలిస్టులను ఇందులో చేర్చాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వాలు పాత్రికేయులను నియంత్రించే అంశంపై సమావేశాల్లో సుదీర్ఘ చర్చ జరిగింది. అదేవిధంగా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, జాతీయ పెన్షన్ విధానం తీసుకురావాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే.విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా జరిగిన ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ప్రారంభించగా ముగింపు సమావేశాల్లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, యూపీ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాపంగా దాదాపు ఐదు వందల మందికి పైగా జర్నలిస్టు ప్రతినిధులు హాజరైన ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఉపాధ్యక్షులు మోహన్ కుమార్, కార్యదర్శులు నమ్రత బోరా, సంతోష్ చతుర్వేది, పులిపలుపుల ఆనందం, కే.శాంతకుమారి, కే.విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కే మిశ్రా, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్,పీజీఐ ఎంప్లాయిూస్ యూనియన్స్ అధ్యక్షుడు డాక్టర్ ఇందుకాంత్ దీక్షిత్, సెక్రటరీ జనరల్ బలరామ్ యాదవ్ తదితరులు ప్రసంగించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వాలని,

### -ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో ఒక అర్బన్ వార్డు, మరియు గ్రామా పంచయతీని పైలేట్ ప్రాజెక్ట్ గా సర్వే బృందాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

### -వికారాబాద్జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** బుధవారము కాన్ఫరెన్సు హాలు నుండి మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార పర్యవేక్షక బృందాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కల్లెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, ట్రిని కలెక్టర్ ఉమా హారతి , ఆర్ డి ఓ వాసుచంద్ర నాలుగు నియోజక వర్గాల మున్సిపల్ కమిషనర్లు, మర్పల్లి, యాలాల్ ,దోమ మండలాల ఏం పి డి ఓ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వార ఆదేశించారు. ఏర్పాటు చేసిన బృందాలకు శిక్షణ కార్యక్రామాలు నిర్వహించాలని, శిక్షణకు ఎంపిక చేసిన సిబ్బంది అందరు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ బృందాలు క్షేత్ర స్తా యీ లో సర్వేను ప్రారంభించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు డిజిటల్ కార్డు కు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ క్రింద వార్డు, గ్రామా పంచాయతీ లలో పూర్తి స్తా యి లోకుటుంబ డిజిటల్ కార్డుకు సంబంధించిన పరిశీలనా మొత్తం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఈ అంశాన్నిఅదనపు కలెక్టర్ లు, ఆర్ డి ఓ లు సమన్వయము తో చేయాలనీ అన్నారు. కుటుంబ డిజిటల్ కార్డు కోసం ఏర్పాటు చేసిన వారికీ శిక్షణ ను ఇచ్చామని అన్నారు. ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో సర్వే కు వెళ్ళే విధంగా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సర్వే అంగన్వాడి టీచర్లకు తెలిసి ఉంటుందని ,వారి సహకారం తీసుకోవాలని, కుటుంబ ఫోటో ఎక్కడ కూడా మిస్ కాకుండా చూసుకోవాలని ,డేటా లో పూర్తి వివరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమానికి జూమ్ కాన్ఫరెన్సు ద్వార జిల్లా స్పెషల్ అధికారి శ్రీమతి.డి. దివ్యా ఐ ఎ .ఎస్ , పాల్గొనిఇట్టి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో సబ్ కలెక్టర్ తాండూర్ ఉమా శంకర్ ప్రసాద్, ఏం పి డి ఓ లు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబుకు విశిష్ట విద్యా సేవా పురస్కారం



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూ బ్రిలియంట్ యూపీ స్కూల్ కరస్పాండెంట్ కురగంటి రాంబాబు కు విశిష్టా విద్యా సేవ పురస్కారం లభించింది. చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో గత 25 సంవత్సరములుగా గ్రామీణ ప్రాంతంలో అనేక మంది విద్యార్థులను తీర్చి దిద్దిన సందర్భంగా ఆయన సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ వారు కంచికచర్ల దగ్గర మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమొక్రటిక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలలో భాగంగా ఈ పురస్కారం లభించినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమొక్రటిక్ అధ్యక్షులు గొల్లపూడి మోహన్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒక విద్యా సంస్థ ను స్థాపించి గత 25 సంవత్సరాలు గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దటమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాంబాబుకు సముచిత స్థానం కల్పించినందుకు అసోసియేషన్ సభ్యులందరు కూడా ఏక గ్రీవంగా తీర్మానం చేసి ఈ పురస్కారాన్ని అందించడం ఆనందదాయకంగా ఉందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నందిగామ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు వై రమేష్ బాబు, సెక్రటరీ ఎండి మస్తాన్,కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ , నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్ కరస్పాండెంట్ వీరేష్ ,నందిగామ, వీరులపాడు ,కంచికచర్ల మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ పుష్పలత, ఎం పద్మ, బి బాలాజీ ,పాల్ కెనడి అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

## ఎర్రవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



ఏలేశ్వరం, **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**ఏలేశ్వరం: మండలంలోని ఎర్రవరం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు,ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చేసిన త్యాగాల వల్ల భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని ఆయన అన్నారు. అనంతరం గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ బాపూజీ శాంతియుత ఉద్యమం ద్వారా భారతదేశానికి స్వతంత్రం తీసుకొని వచ్చారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం ఈవోపీఆర్డి సూర్యనారాయణ, సెక్రటరీ వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు బస్వా ప్రసాద్, గొడుగు నల్లబ్బాయి, మండల బిజెపి అధ్యక్షుడు కూరాకుల రాజా, బందారు సూరిబాబు,ఎన్ డి ఏ కూటమి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిదీ....

### -కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్.....



రామగుండం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** బుధ వారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిని అనిఅన్నారు. అంతే కాకుండా దేశానికి స్వతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ పాత్ర ఎనలేనిదని, మహాత్మా గాంధీ ఎంతోమందికి స్ఫూర్తిని ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమములో వివిధ ఎమ్మెల్యే లు , కార్పొరేషన్ చైర్మన్లు తో పాటు ఎన్టియుసి ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి అర్ డీ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ నిర్వహించిన యువ కెరటాలు



హుజురాబాద్ నియోజకవర్గం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి నెహ్రూ యువ కేంద్ర శివ రుద్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాములపల్లి యువజన సంఘం అధ్యక్షుడు గుత్తికొండ పవన్ ఆధ్వర్యంలో ఈరోజు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు స్వచ్ఛత హి సేవ 2024. కార్యక్రమన్ని పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు యువజన సంఘం నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మంత్రి వంశీకృష్ణ,ఇంగ్లే రమేష్ ,బోగ హరికృష్ణ, జయప్రకాష్ ,సమ్మయ్య,ప్రభాకర్, మురళి,రాజు, సాయికృష్ణ ,జశ్వంత్ ,అజయ్,రాకేష్,చరణ్ తేజ, శ్రీరామ్, విశ్న్, రాకేష్, నాగచారన్, శివకాంత్, సాయి, అఖిల్ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు



## క్రీడారంగంలో మంచి అవకాశాలను యువత వినియోగించుకోవాలి

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వికారాబాద్ డిస్ట్రిక్ట్ వారి ఆధ్వర్యంలో వికారాబాద్ బ్లాక్ (గ్రౌండ్స్ లో అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్బంగా క్రీడాకారులతో ఆత్మీయ కరచలనం చేసి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించిన సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ అదేవిదంగా టోర్నమెంట్ నిర్వాహకులు మరియు వివిధ పాఠశాలలకు చెందిన పీఈటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వికారాబాద్.జిల్లా పోలీస్కార్యాలయంలో జిల్లా ఎస్.పి .కే .నారాయణ రెడ్డి ఐపీఎస్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ గారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారని, ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాంటి మహెూన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. అయినా వాటన్నింటనీ అధిగమించి మహాత్ముడు ఓ వ్యక్తి నుండి మహాశక్తిలా మారాడు. బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది, కావున ప్రతి ఒక్కరు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీరవీందర్ రెడ్డి ,ఆర్ఐ దేవిడ్ ,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, డిపిఓ సిబ్బంది,ఏఆర్ ,క్యూఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# దసరా పండుగకి ఉరికెళ్తున్నారా...

## -జాగ్రత్త.. పోలీస్ వారి సూచనలు పాటించండి....

## -సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళు_న్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి...

## -రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక...

రామగుండం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** దసరా పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

### ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:



ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్, చెట్లకు లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను,వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. 1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్, ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళు_న్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి, ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి, ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే, చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాల కు మంచములు, పరుపులు వితరణ



నందలూరు, **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**మండల కేంద్రంలోని నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోజువారీ వైద్య సేవలకు వచ్చేటువంటి రోగులైన వృద్ధులు మరియు బాలింత మహిళలకు ఆసుపత్రి నందు వైద్య చికిత్సలు తీసుకొనుటకు మంచములు తక్కువ ఉన్న కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఆసుపత్రి వైద్యులు వాకర్స్ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ సభ్యుల దృష్టికి తీసుకురాగా గాంధీ జయంతి సందర్భంగా ఇవాళ నందలూరు లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్ ల ద్వారా వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొండూరు శరత్ కుమార్ రాజు సూచన మేరకు నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు 4 ఐరన్ మంచములు, పరుపులు మరియు దిండ్లు తో సహా ఇబ్బందులు పడుతున్న రోగుల వైద్య చికిత్స కొరకు ఆసుపత్రి నందు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ కార్తీక్ లు మాట్లాడుతూ ఆసుపత్రిలో మంచముల కొరత గురించి క్లబ్స్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి మంచములు మరియు పరుపులు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయభాస్కర రావు, ఎస్ ఐ ఆఫ్ స్పెషల్ పోలీస్ మన్నెం రామమోహన్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణి యాదవ్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, క్లబ్ ట్రెజరర్ కొత్తపల్లి రాజా చారి, జంగం శెట్టి హరి, గాడి సునీల్ రెడ్డి,గంధం గంగాధర్, ఉప్పు శెట్టి సుధీర్, గుండు సురేష్,ఆంజనేయులు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి స్మరణలో ప్రణవ్

### స్వాతంత్రం కోసం మహాత్ముడు చేసిన సేవలు మరువలేనివి ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



హుజురాబాద్ నియోజకవర్గం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి - కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్. - వావిలాల ఖాదీ గ్రామద్యోగ ప్రతిష్ట సంస్థ సందర్శన.- నిర్వహకులతో కలిసి రాట్నం మీద నూలువడికిన ప్రణవ్ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బ్రిటిష్ పాలకుల నుండి విముక్తికొరకు,సత్యమార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివనీ అన్నారు.అనంతరం జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల గ్రామములో గల వావిలాల ఖాదీ గ్రామద్యోగ్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనీ,కార్మికులతో కలిసి రాట్నం మీద నూలు వడికారు.ఈ సందర్భంగా నిర్వహకులు ప్రణవ్ కు స్వాగతం పలికారు.ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు.గాంధీ ద్వారా నెలకొల్పబడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభమై,1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థాగా ఏర్పడిందనీ,తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహ రావు చైర్మన్ గా కొనసాగారు.తదనంతరం వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావ్ సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారనీ,ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారనీ తెలిపారు.ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. తనుగులజి ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల వాగును ప్రణవ్ సందర్శించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.రైతులకు సంబంధించిన విషయం కాబట్టి ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రణవ్ కోరారు.

## ప్లాస్టిక్ ను నివారిద్దాం.. సమాజాన్ని మెరుగుపరుద్దాం..

## బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి



బాపట్ **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** సూర్యలంక సముద్ర తీరం లో విజయవంతమైన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం ప్లాస్టిక్ ను నివారిద్దాం.. సమాజాన్ని మెరుగు పరుద్దాం అని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు అద్వర్యం లో సూర్యలంక సముద్ర తీరం లో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని స్వచ్ సాగర్ సురక్షిత సాగర్ అనే థీమ్ తో జరిగింది. ఈ సందర్భముగా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ మరియు బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు నెహ్రు యువ కేంద్ర వాలంటీర్లు పెద్ద ఎత్తున ఉత్సాహముగా పాల్గొని సూర్యలంక సముద్రతీర ప్రాంతం లోని వ్యర్థాలను వేరివేసి శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా హాజరైన బాపట్ల జిల్లా కలెక్టర్ ముందుగా గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఆ తరువాత ఆయనమన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఎలా ఉంచుకోవాలి అని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు, పారిశుద్ధ్య కార్మికులను

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన ఎన్ డి ఏ కూటమి నాయకులు



నందలూరు,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బస్టాండ్ కూడలిలో ఎన్డీఏ కూటమి నాయకులు బుధవారం నాడు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్టీసీ రీజినల్ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయనకు పూలమాలలు వేసి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఎద్దల విజయసాగర్, జంగంశెట్టి సుబ్బయ్య, పల్లె సుబ్రహ్మణ్యం, జంగంశెట్టి సుబ్రహ్మణ్యం, చామంచి పెంచలయ్య, సుబ్బరాయుడు, కానుకుర్తి వెంకటయ్య, మోడపోతుల రాము, రెడ్డయ్య, శ్రీనివాసులు, నాయుడు, కూటమి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



బాపట్ల **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గాంధీ జయంతి వేడుక లు మరియు స్వచ్ఛహీ సేవా కార్యక్రమం గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ మరియు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కాలేజీ నందు మరియు సూర్యలంక బీచ్ నందు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను నిర్వహించినారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అక్టోబర్ 2, 1869 న జన్మించి న మహెూన్నత వ్యక్తి అని, సత్యం మరియు అహింస యొక్క శక్తిని విశ్వసించిన వ్యక్తి అని ఈ సూత్రాలపై ఆయనకున్న దృఢవిశ్వాసం మన దేశానికి స్వాతంత్రం తెప్పించడానికి దోహద పడిందని తెలిపారు. మనం కూడా అహింస,నిజాయితీ ,సరళత మరియు దయతో జీవించడానికి కృషి చేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో వివిధ భాషలు సంస్కృతులు ఆచార వ్యవహారాలు ఇలా అనేక వ్యవహారాల్లో వైవిధ్యం ఉన్నప్పటికీ భారతదేశాన్ని ఒక జాతిగా నిర్మించి జాతీయ ఉద్యమం లో ఒక త్రాటి పై నిలిపిన గొప్ప వ్యక్తిని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్రమైన భారతదేశం సాధించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమమును జరుపుకుంటున్నామని తెలిపారు.నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ కిరణ్మయి మాట్లాడుతూ స్వచ్ఛ హి సేవ కార్యక్రమం వలన సమాజంలో అందరికీ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బీచ్ లో శ్రమదానం చేసి వ్యర్థాలను తొలగించారు.ఈ కార్యక్రమమునకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే రాజేంద్ర, మెరైన్ పోలీసులు , ప్రజలు పాల్గొనినారు. ప్రొ.డి నిరంజన్ బాబు డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల.

## గడ్డివానిపల్లి గ్రామంలో గాంధీ జయంతి

### కాంగ్రెస్ యువ నాయకులు గడ్డి శ్రీనివాస్



హుజురాబాద్ నియోజకవర్గం**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి గడ్డివానపల్లె గ్రామంలో ఈరోజు నిరంతర పోరాట యోధుడు దేశం కోసం కుటుంబాన్ని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారితో నిరంతర పోరాటం చేసి దేశంలోని అన్ని రాష్ట్రాలను ఐక్యం చేసి ప్రజల్లో చైతన్యాన్ని కల్పించి తిరుగుబాటు చేసి బ్రిటిష్ వారిని మన దేశం నుండి పంపించి దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత గాంధీ గారిది అతను చేసిన పోరాటం గురించి గానీ ఉద్యమాల గురించి గానీ భావితరాలకు విద్య పరంగా అందింప చేయాలని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో గొర్ల సునీల్ సతీష్ ఓదెలు నవీన్ పాల్గొన్నారు

## సర్పంచ్ లక్కిరెడ్డి రవణమ్మను పరామర్శించిన దద్దాల



కనిగిరి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మిరెడ్డిపల్లి సర్పంచ్ కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు వైసీపీ నాయకులు ఆమే ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమే ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి , మాజీ సింగిల్ విండో చైర్మన్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం,మండల కోఆప్షన్ రహీం, గొబ్బిళ్ళ శ్రీను, ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకిరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి,సర్పంచి నాగార్జున రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సంగటి మహేందర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## కమిషనరేట్ లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు....

### -అహింసే ఆయుధం.. అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం...

### -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ....



రామగుండం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జయంతి వేడుకలను ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ,పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ లు అనిల్, శ్రావణి, పోచలింగం, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



ఏలేశ్వరం **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ అధ్యక్షులు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ బాపూజీ బ్రిటిష్ వారిని ముచ్చెమటలు పట్టించి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన మహెూన్నత వ్యక్తి అని ఆయన అన్నారు.అంతే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నో కష్టాలు పడి స్వాతంత్ర్య సాధించేవరకు శక్తి వంచన లేకుండా కృషి చేసిన మహనీయుడు బాపూజీ అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అలమండ వెంకట దుర్గాప్రసాద్, ఉడతల రమణారావు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రమణయ్య చౌదరినీ పరామర్శించిన దద్దాల



కనిగిరి **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వరపురం పంచాయతీ వైసిపి నాయకులు గుదే రమణయ్య చౌదరినీ వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు వైసీపీ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి , మాజీ సింగిల్ విండో చైర్మన్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం,మండల కోఆప్షన్ రహీం, గొబ్బిళ్ళ శ్రీను, ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకిరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి,సర్పంచి నాగార్జున రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సంగటి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## క్రీడాదుస్తులను అందించిన అంజన్ కుమార్



రామడుగు,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** ఎస్ జి ఎఫ్ 17 సంవత్సరాల విభాగానికి చెందిన బాలబాలికలకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ ను రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన షిప్ అండ్ గోట్ చైర్మన్ శనిగరపు అంజన్ కుమార్ ఉచితంగా అందించారు. ఈ రెండు జట్లు నారాయణపేట జిల్లా కోస్గిలో ఈ నెల 3 నుండి నుండి 5వరకు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటాయని జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుకుమార్తెలిపారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థాయిలో నిలవాలని క్రీడాకారులకుసూచించారు. క్రీడా దుస్తులను అందించిన అంజన్ కుమార్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ జిఎఫ్ కార్యదర్శివేణుకుమార్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జి శ్రీను,ఫిజికల్ డైరెక్టర్లు కొమురోజు కృష్ణ, బాబు శ్రీనివాస్ బన్సీలాల్ ఆడేపు శ్రీనివాస్ రాజకుమార్ హనుమంతు అనూప్ రెడ్డి,మహేష్ లావణ్య హ్యాండ్‌బాల్ కోచ్ కలిగేటి శ్రీనివాస్ మనీ అకాడమీ డైరెక్టర్ మహిపాల్ పాల్గొన్నారు.

## రామడుగులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..



రామడుగు, **(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :**గాంధీ జయంతిని పురస్కరించుకుని రామడుగు మండలం గోపాల్ రావు పేట వ్యవసాయ మార్కెట్ లో కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి బస్టాండ్ చౌరస్తాలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సప్త ప్రసన్నా రెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కర్ర ప్రభాకర్ రెడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాజేశ్వరి తాసిల్దార్ కార్యాలయంలో వెంకటలక్ష్మి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిండి సత్యం కమిటీ డైరెక్టర్లు జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ల కవిత రాజు లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ కర్ర శ్యామ్ సుందర్ రెడ్డి కార్యదర్శి రాంపల్లి శ్రీనివాస్ కోశాధికారి పాకాలమోహన్ కర్ర రాజిరెడ్డి ముదిగంటి రాజిరెడ్డి దామోదర్ రెడ్డి అంజి యాదవ్ గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ పాఠశాల విద్యార్థులు.




రామడుగు,**(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :** రామడుగు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు రాగం ఈశ్వర్ మామిడి మామిడి సిద్ధార్థ బోయిని చైతన్య విద్యార్థులు ఎంపికయ్యారు.. గత నెల 30న ఎస్ జి ఎఫ్ పోటీలలో అత్యంత ప్రతిభ చూపి ఎంపికయ్యారు. ఈ నెల 3 నుండి 5 వరకు నారాయణఖేడ్ జిల్లా కోస్గిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఎంఈఓ వేణు కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఉపాధ్యాయులు ఆడెపు మనోజ్ కుమార్ శ్రీనివాస్ రమేష్ పిడి దీప విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## గీతాంజలి లో ఘనంగాబతుకమ్మ సంబరాలు...



రామడుగు, (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :రామడుగు మండలం రుద్రారం గ్రామంలోని గీతాంజలి మోడల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు. విద్యార్థినిలు కోలాటం ఆడుతూ చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ గుజ్జుల రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా తొమ్మిది రోజుల పాటు ఆడ బిడ్డల ఆటా పాటలతో,పల్లెలు కలకలలాడుతూ జరుపుకునే పెద్దపండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుజ్జుల దేవిక ఉపాధ్యాయినులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో పోస్టులపై రామగుండం కమీషనరేట్ పోలీసుల నిఘా...

### -రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, ఫ్వార్వార్డ్ చేసిన జైలుకే....

### -పోలీస్ కమీషనర్ శ్రీనివాస్.....



రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ అమలు చేసి, జైలుకు పంపిస్తామని పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. రామగుండము పోలీస్ కమీషనరేట్ లో కొంతమంది ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియాలను వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, దేవుళ్ళకు సంబంధించి కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. కొంతమంది వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని ప్రతి గ్రూపులలో ప్రజలను ధర్నాలు, రాస్తారోకోలు, గొడవలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా గుమ్మికుడి వర్గ పోరును రెచ్చగొట్టే విధంగా సందేశాలు పంపడం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఓ వర్గాన్ని, వ్యక్తులను కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై, మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించె వారిపై నిరంతరం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా సోషల్ మీడియా పోస్ట్ లపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది వారి వ్యక్తిగత సోషల్ మీడియా ప్రొఫైల్ డిపిలుగా చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో కూడిన ఫోటోలను పెట్టుకోవడం జరుగుతుందని వాటిని వెంటనే తొలగించాలని అని సిపి హెచ్చరించారు.

## ఎన్సీపీ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు.



రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) :స్థానిక గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఎన్సీపీ పార్టీ యువజన నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో.... భారత జాతిపిత మహాత్మా గాంధీ, భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి, లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటానికి పూల మాలలు వేసి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారు చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ, భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రజలందరూ అహింసా మార్గంలో నడవాలని, భారత దేశ మొదటి రైల్వే శాఖ మతమంత్రి , మాజీ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నినాదం జైజవాన్ జైకిసాన్ అనేది ఇప్పటికి మనందరం పాటించాలని, రామగుండం కార్పొరేషన్ ఏరియాలో భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి, భవిష్యత్తు తరాలకు వారు చేసిన త్యాగాలు, వారి పోరాటాలు తెలిసే అవకాశం ఉంటుందని , కాబట్టి రామగుండం నగర మేయర్, కమీషనర్ లకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పక్షాన జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని “ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, యువజన నాయకులు మొలుగూరి మహేష్, విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్, సదానందం గౌడ్, భాస్కర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట దేవస్థానంలో శరన్నవ రాత్రుల ఉత్సవాలు



హుజురాబాద్ నియర్ వర్గం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి తేదీ. 03/10/2024. గురువారము నుండి తేదీ 12/10/2024. శనివారం వరకు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఇల్లంథకుంట నందు దసరా ఉత్సవములను పురస్కరించుకొని శ్రీ శ్రీ రామ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవముగా నిర్వ హించబడును. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు అర్చనలు తీర్థ ప్రసాద వినియోగము జరుగును. ఇందులో భాగంగా తేదీ.10/10/2024. గురువారం రోజున సద్దుల. బతుకమ్మ పండగ. తేదీ 12/10/2024. శనివారం రోజున దసరా పండగ జరగను. దసరా పండుగ రోజున శ్రీ స్వామి వారి ప్రధాన దేవాలయం నందు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు అర్చనలు స్నాపన తిరుమంజనా కార్యక్రమము నిర్వ హించబడును వాహన పూజలు నిర్వహించబడును సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామివారి గ్రామ దేవాలయములో శమీ వృక్ష పూజ జరిగిన అనంతరం శ్రీ స్వామి వారు అశ్వ వాహనంపై గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనమిస్తారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు



తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు కె సుధాకర్ ఉత్సవ కార్యక్రమంలో ప్రతిరోజు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రతిరోజు కార్యక్రమ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



హుజురాబాద్ నియోజకవర్గం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యన్ని అందించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని రామారావు అన్నారు గాంధీజీ 155 వ జయంతి సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే స్వాతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ 120 వ జయంతి సందర్భంగా లాల్ బహుదూర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా వ్యవసాయపరంగా పటిష్ట పరిచిన దార్శనికుడు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ కిరణ్ మహేష్ గోపాల్ రెడ్డి సాయి రమేష్ రాజబాబు రవికుమార్ రమేష్ ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పువ్వులను పూజించే పండుగే "బతుకమ్మ" వేడుకలు ప్రారంభం...



చొప్పదండి,(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : సంస్కృతి సంప్రదాయాలకు నిలయం తెలంగాణ.. తెలంగాణలో పూలనే పసుపు కుంకుమతో కలిపి గౌరమ్మగా చేసి దేవతగా కొలిచి తొమ్మిది రోజులపాటు పట్టణ పల్లె అనే తేడా లేకుండా బతుకమ్మ వేడుకలనుఘనంగా జరుపుకుంటారు.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పల్లె పట్నం అనే తేడా లేకుండా వీధి వీధిన ఎంగిలిపూల బతుకమ్మ రంగురంగుల పూలతో పేర్చి బుధవారం అమావాస్య రోజున సాయంత్రం వేళల్లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలను మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు.. ఈ కార్యక్రమంలో మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజు మటన్ విక్రయం...!!

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కే.అరుణ్ కుమార్...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : అహింసను ఆయుధంగా చేసుకుని స్వతంత్ర్యం తెచ్చిన మహాత్ముడి జయంతి సందర్భంగా ప్రభుత్వం జంతువధ, మద్యం విక్రయాలను నిషేధించింది.కానీ ఓ వ్యక్తి నేరమని తెలిసిన కూడా వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పుల్లపల్లి పెట్రోల్ పంపు సమీపంలో ఉన్న ఓ మటన్ దుకాణంలో మాంసం విక్రయాలు చేశాడు.అట్టి వ్యక్తి నవాబ్ పేట్ పోలీస్ స్టేటస్ లో కేసు నోమోదు చేసినట్లు ఎస్సై కే.అరుణ్ కుమార్ తెలిపారు.

## ఐఎన్టీయుసి ఆధ్వార్యంలో మహాత్మా గాంధీ 155వ. వేడుకలు....




రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : మహాత్మా గాంధీ 155 వ. జయంతి సందర్భంగా బుదవారం స్థానిక జనక్ భవన్ లో ఐఎన్టీయుసి - 1 వైస్ ప్రెసిడెంట్ కె .సదానందం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు పి .ధర్మ పురి మాట్లాడుతు. గాంధి 1869 అక్టోబర్ రెండున కరంచంద్ గాంధీ పుతిలీ బాయిల కు పుట్టిన సంతానమే గాంధీ అని తెలిపారు. తన 19వ. ఏటనే డిగ్రీ పూర్తి చేసిన తర్వాత ఎల్ ఎల్ బి చదవడం కోరకు దక్షిణ ఆఫ్రికా కు వెళ్ళి ,అక్కడ న్యాయ విద్య పూర్తి చేసుకుని ,ప్రాక్టీసు చేసేవాడు ఒకానొక సందర్భంలో దక్షిణాఫ్రికా లో రైలులో ప్రయాణిస్తుండగా, అక్కడి తెల్లవాళ్ళు గాంధీ ని జాతి వివక్షతో రైలు లోనుండి నెట్టి వేయడం తో అక్కడ జాతి వివక్ష గురి కావడం తో, 1914 ఇండియా కు రావడం జరిగిందీ. అప్పటికే ఇండియా లో స్వాతంత్ర సంగ్రామ పోరాటం గోపాల కృష్ణ గోఖలే, లాలా లజపతి రాయ్, బాల గంగాధర తిలక్ ల నేతృత్వం లో జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలిపి ఉద్యమంలో పాల్గొనడం జరిగిందీ. కొంత కాలానికి గోపాల కృష్ణ గోఖలే, లాలా లజపతి రాయ్, బాల గంగాధర తిలక్ లు వయసు మీద పడడం తో ఉద్యమాన్ని గాంధి జవహర్ లాల్ నెహ్రూ సర్దార్వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్ర బోస్, బాబూ రాజేంద్ర ప్రసాద్ మౌలానా,అబ్దుల్ కలాం, ఆజాద్ బాబూ, రాజేంద్ర ప్రసాద్, బి అర్ అంబేద్కర్ ల సహాయంతో ఉద్యమాన్ని తన చేతిలోకి తీసుకుని,1932 లో ఉప్పు సత్యాగ్రహాన్ని, ఉద్యమాన్ని కొనసాగించి తన చేతి కర్ర సహాయంతో రోజుకు పదిహేను కిలోమీటర్లు నడుస్తూ ,దేశ ప్రజలను జాగృతం చేసేవాడు అనీ పేర్కొన్నాడు. శాంతి అహింస అనే రెండు ఆయుధాలతో స్వాతంత్ర్యాన్ని సాధించిన ఘనుడు గాంధి అని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి




జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి దాస్ ,జాయింట్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్ (టైసన్ శ్రీను ),కేంద్ర కమిటీ నాయకులు తాటి రాజయ్య ,బ్రాంచ్ కమిటీ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్, గడ్డం వెంకన్న ,మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి అన్వేష్, తాటి కొండ ఆంజనేయులు, పిట్ కమిటీ నాయకులు గణపతి, దామోదర్,ఎల్ ఆంజనేయులు, జనగామ రాజేశం ,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు కంకల రమేష్, తుమ్మ రవి ,ఖాదర్ పాషా ,సోమేష్ ,రామన్న, సమ్మయ్య,ఎన్ రాజన్న, సత్తెయ్య ,రాములు, ప్రభాకర్ ,బుచ్చన్న, రాఘవ రెడ్డీ ,సత్తిరెడ్డి, సంగెం రాజమౌళి ,దేవసాని శ్రీను, బి .కనుకయ్య ఇంకా ఆనేక మంది కార్య కర్తలు పాల్గొన్నారు.

## బాపూజీని అనుసరిద్దాం - స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : చేవెళ్ల నియోజకవర్గం లోని చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్యాగ్రహమే ఆయుధంగా తెల్ల దొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్మా గాంధీ జయంతి రోజు, ఆ మహనీయుని స్మరించుకున్న చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సత్యవ్రతం, నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం బాపు జీవన విధానం. ఈ జీవన విధానంతో ఎవరైనా మారుతారు. బాపూజీ చూపించిన మార్గంలో నడుస్తూ, ఆయన అవలంభించిన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబిస్తే దేశంలో నేరాలు ఉండవు. అవినీతి, అరాచకాలు ఉండనే ఉండవు. మనమందరం గాంధీజీ ఆచరించి చూపించిన మార్గంలో నడుస్తూ దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను గాడిలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అదే అసలైన స్వతంత్ర భారతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా,ప్రతినిధులు, సీనియర్ నాయకులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



## ప్రాణాలైనా అర్పిస్తాం... వర్గీకరణ ను అడ్డుకొని మాలల గొప్పతనాన్ని చాటుతాం....

### మాలమహానడు జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి....



రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి జ్యోతి నగర్ పట్టణం అన్నపూర్ణ కాలనీ లో మల్లె పల్లి నగేష్ అధ్యక్షతన, మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథీ గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి, కత్తెర మల్ల రమేష్, దేవి లక్ష్మి నర్సయ్య హాజరు అయి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశం లో ఎస్సీ వర్గీకరణ పై వ్యతిరేకం పెరిగి మోడీ మెడకు చుట్టూ కుంది అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగానికి విరుద్దంగా జరిగిందిఅని అన్నారు. మోడీ కుట్ర చేసి బహుజనులను విడగొట్టే విధానం ను తిప్పి కొడుతామన్నారు. 341 ఆర్టికల్ ద్వారా చేయాలన్నా ఇంగితా గ్యానం మోడీకి, సుప్రీం కోర్టు జడ్జి లకు లేకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. బహుజనులు తలుచుకుంటే మోడీ కనుమరుగు అవుతారన్నారు. ప్రాణాలైనా అర్పిస్తాం వర్గీకరణ ను అడ్డుకుంట మన్నారు. మాలలంటే వట్టి మట్టి కాదని మాలలను కదిలిస్తే మట్టిలో దిగితే మన కాలు ఎలా అయితే లాక్కుంటే రాదొ... అలాగే మాలకులస్తులతో పెట్టుకుంటే అలాగే మట్టితో పెట్టుకున్నట్టేనని ,మాలలంటే మట్టి కాదు మాలలంటే మట్టిలో మాణిక్యం లాంటి వారని, ఎప్పటికైనా నీ ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే అంతవరకు రాత్రి ,పగలు కష్టపడి ప్రాణాలు అర్పించైన వర్గీకరణను సాధిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశం లోపలువురిని కండువా కప్పి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమం లో కత్తెర మల్ల రమేష్ ,మల్లె పల్లి నగేష్, మేకల నారాయణ, కనికి నాగరాజు, దబ్బేటా కమలాకర్, సి ఎచ్ సత్యం, గోషిక మల్లేష్, మేకల పురుషోత్తం ,మేకల లింగయ్య, మేకల మహేందర్ ,సి ఎచ్ దేవదాస్, గుండా శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాదండి గ్రామంలో శాశ్వత అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని, ఎమ్మెల్యే రాజు ఠాగూర్ కు వినతి పత్రం సమర్పించిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి గౌస్ బాబా....



రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : అంతర్గాం మండలంలోని రాయదండి గ్రామంలో శాశ్వత అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని, రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి గౌస్ బాబా ,రాయదండి ఉపసర్పంచ్ తాని పవన్ కుమార్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి గౌస్ బాబా, రాయదండి ఉపసర్పంచ్ పవన్ కుమార్ మాట్లాడుతూ, రాయదండి గ్రామంలో శాశ్వత అంగన్వాడి భవనం లేనందున ప్రాథమిక ఉన్నత పాఠశాల అయినటువంటి పాఠశాలలో అంగన్వాడి నిర్వహిస్తున్నారని ,కానీ ఇప్పుడు అది శిథిలావస్థ స్థితిలో కూలిపోవడానికి సిద్ధంగా, ప్రమాదకరంగా ఉన్న గదిలో అంగన్వాడిని నిర్వహిస్తుండడంతో అంగన్వాడి కేంద్రంలోకి సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 36 మంది గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందించడం కష్టంగా మారింది, శితిలావస్థ స్థితిలో ఉన్న ఈ గదిలో అంగన్వాడి కేంద్రం నిర్వహిస్తుండటంతో పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించేందుకు భయపడుతున్నారు. కావున ఆ గ్రామంలోని 0 నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి సేవలు వినియోగించుకోవడానికి, రావడానికి భయాందోళనకు గురి కావడం జరుగుతుంది. ఎందుకంటే ఆ భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియదనే భయంతో ప్రజలు భయపడుతున్నారు. మా రాయదండి గ్రామంలో శాశ్వత అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని, రాయదండి గ్రామ ప్రజల పక్షాన మేము కోరుతున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి గౌస్ బాబా, రాయదండి ఉపసర్పంచ్ తాని పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి గౌస్ బాబా, రాయదండి ఉప సర్పంచ్ తానీ పవన్ కుమార్, కోయిలాల శంకర్, ఎస్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి పీస్ ర్యాలీ చేపట్టిన సిఎస్ఎఫ్...

### -సిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజయంతి.....

### -జాతిపితకు సిఎస్ఎఫ్ ఘన నివాళి....




రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని రామగుండం ప్రాంత ప్రముఖుల సామాజిక వేదిక సివిల్ సొసైటీ ఫోరం సభ్యుల ఆద్వర్యంలో బుదవారం నాడు స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో 'పీస్ ర్యాలీ'ని నిర్వహించారు. మహాత్మాగాంధీ ప్రవచనాలను, సూక్తులను తెలుగు, ఇంగ్లీష్ బాషలలో ముద్రించి ప్లకార్డుల రూపంలో ర్యాలీగా ప్రదర్శించడం ప్రధానాకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ. మానవాళి మనుగడకు మహాత్మాగాంధీ ప్రవచించిన అహింసా, సత్యాగ్రహం, శాంతి మార్గాల బాటలో ప్రతి ఒక్కరు నడిచినరోజునే మహాత్మునికి ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం సివిల్ సొసైటీ ఫోరం బాధ్యులు ముడుతనపెల్లి సారయ్య, లక్కం భిక్షపతి, ముకుందరెడ్డి, విజయానంద్, విజయ్ కుమార్ గౌడ్, సురేందర్ రెడ్డి, ముచ్చుకుర్తి చంద్రమోళి, రవికిరణ్, తోటవేణు, నామని శ్రీనివాస్, జేవి రాజు, కానుగంటి శ్రీనివాస్, పెద్దపల్లి పోచం, ఊట్ల శ్రీనివాస్ రెడ్డి, దొంతుల కనకయ్య, సత్యనారాయణ, గందే శ్రీ వీరేశం, పోకల ఆంజనేయులు, చందా తిరుపతి, సాయిక్రిష్ణ, సంతోష్ రెడ్డి, దేవినేని శ్రీనివాసరావు, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ప్రదాత మహాత్మా గాంధీ

### -అతని స్ఫూర్తిదాయకమైన మార్గంలో పయనిద్దాం

### -మాజీ స్పీకర్,వైసిపి పార్లమెంటరీ పార్టీ పరిశీలికలు తమ్మినేని సీతారాం

### -ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



ఆముదాలవలస,(అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : భారతదేశ స్వతంత్ర సంగ్రామ చరిత్రలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయంగా నిలిచిందని మాజీ స్పీకర్ మరియు వైసీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ పరిశీలకలు తమ్మినేని సీతారాం అన్నారు.నాటి స్వతంత్ర సమరయోధుల్లో మహాత్మా గాంధీ చరితార్థుడిగా ఆయన కొనియాడారు. బుధవారం ఆమదాలవలసలో మున్సిపాలిటీ పరిధిలోని వన్ వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం మరియు గాంధీనగర్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మార్గంలో పయనిస్తూ, ప్రజలను చైతన్యవంతులు చేస్తూ స్వతంత్ర సాధన కోసం మహాత్ముడు వేసిన అడుగులు చరిత్రలో ప్రత్యేక పేజీలుగా నిలిచాయన్నారు. స్వతంత్ర పోరాటంలో గాంధీ పాత్రను, అతను పోషించిన క్రియాశీలక నిర్మాణాన్ని చరిత్రకారులు గాంధీ యుగంగా అభివర్ణించారన్నారు.అటువంటి మహనీయుని త్యాగ ఫలాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత,దేశాభివృద్ధికి బాసటగా నిలవాలన్నారు. అహింస మార్గమే ప్రధాన అజెండాగా బారిష్టర్ వృత్తిని విడిచిపెట్టి,స్వతంత్ర సంగ్రామంలో అడుగులు వేశారన్నారు మహాత్ముని సిద్ధాంతాలు, ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచానికే భారతదేశాన్ని దిక్సూచిగా మలిచేలా పాలకులు వ్యవహరించాలన్నారు. దేశం యొక్క స్వతంత్ర కాంక్షను, ప్రపంచ దేశాల్లో వెలుగెత్తి చాటిన ఘనత మహాత్మా గాంధీకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవి కుమార్ సీనియర్ నాయకులు కోట గోవిందరావు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ బొడ్డేపల్లి అజంత కుమారి వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు సంపతరావు రామారావు పొడుకు శ్రీను పొన్నాడ చిన్నారావు కూన రామకృష్ణ పొదిలాపు తిరుపతిరావు మామిడి రమేష్ కుప్పిలి సత్యనారాయణ సాధు కామేశ్వరరావు బొడ్డేపల్లి రమణమూర్తి సిల్లామల్లి కుసుమంచి శ్యాం ప్రసాద్ యాల్ల హేమంత్ మద్దాల రంజిత్ విజయ్ అత్తలూరి రవికాంత్ మెట్ట చక్రధర్ రావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టిపిసి ఘనంగా జరుపుకున్న గాంధీ జయంతి వేడుకలు....



రామగుండం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : రామగుండం ఎన్టిపిసి లో 155వ గాంధీ జయంతిని ఉత్సాహంగా స్వచ్ఛత పట్ల నిబద్ధతతో జరుపుకున్నారు గాంధీ యొక్క 155వ. జయంతిని పురస్కరించుకుని గాంధీజీ విలువలను పెంపొందించడానికి ఉద్దేశించిన అనేక కార్యక్రమాలతో దేశానికి చేరాయి. ఐక్యత, పర్యావరణ, పరిరక్షణ, పచ్చని ప్రదేశాలను ప్రోత్సహించడంలో ఎన్టీపీసీ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తూ, పర్మినెంట్ టౌన్షిప్ వద్ద జిఎం బంగ్లా దగ్గర జరిగిన ఉత్సాహభరితమైన మార్నింగ్ వాక్ , మాస్ ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్‌తో ఈ రోజు ప్రారంభమైంది. వేడుకలు మహాత్మా గాంధీ స్టేడియంలో కొనసాగాయి, ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేదార్ రంజన్ పాండు తన ప్రసంగంలో, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన అపారమైన త్యాగాలను ప్రతిబింబించారు. మన దైనందిన జీవితంలో గాంధీ సిద్ధాంతాలను, ప్రత్యేకించి పరిశుభ్రత, అహింస సత్యాన్ని ఆచరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు . క్లీనర్‌ను రూపొందించడంలో



వ్యక్తిగత బాధ్యత యొక్క ఆవశ్యకతను ఎత్తిచూపుతూ ఈ విలువలను యువతరంలో పెంపొందించాలని, కేదార్ రంజన్ పాండు ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించారు. మరింత స్థిరమైన పర్యావరణం. గాంధీజీ స్వచ్ఛ భారత్ దార్శనికతకు అనుగుణంగా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, విభాగాల అధిపతులు, డిఎంఎస్ సీనియర్ సభ్యులు, వివిధ సంఘాలు, సంఘాల ప్రతినిధులు, నివాసితులు పాల్గొన్నారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్. వారి ఉనికి సమాజ స్ఫూర్తిని, మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని అనుసరించాలనే సామూహిక సంకల్పాన్ని వివరించారు. ఈ వేడుక జాతిపితకి నివాళులర్పించడమే కాకుండా, స్థిరమైన వృద్ధి, సామాజిక బాధ్యత అనే ఎన్టీపీసీ యొక్క మిషన్‌కు స్ఫూర్తినిచ్చే విలువలను గుర్తుచేసేలా కూడా పనిచేసింది.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



హుజురాబాద్ నియోజకవర్గం (అక్టోబర్ 02 జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి ఇల్లంతకుంట మండల కేంద్రంలో కనగర్తి గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామ ఆడబిడ్డలు ఆటపాటలతో బతుకమ్మ సంబరాన్ని గొప్పగా జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కనగర్తి గ్రామ యూత్ సభ్యులు నిర్వహించారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com